'నిప్పు లేనిదే పొగ రాదం'టారు. నిజంగా నిప్పు లేకుండా పొగ లేచే సందర్భాలుండవా?

# యాక్సిడెంట్

విన్నకోట సుశీలాదేవి



ఉదయం పది గంటలకు ఆఫీసుకు రాగానే నాకు ఒక దుర్వార్త అందించాడు రాజారావు.

అప్పుడే రిజిష్టర్లో సంతకం పెట్టి వచ్చి నా సీటులో కూర్చున్నాను. నన్ను చూసి పరిగెట్టుకు వచ్చాడు రాజారావు. వచ్చి-

"ఇది విన్నారా! గురూగారూ!" అన్నాడు కంగారుగా.

నేను కుర్చీలో కాళ్ళు బారచాపుకుని కూర్చుని రుమాలుతో ముఖం అద్దుకుంటూ-

"ఏ విషయం?" అన్నాను చాలా తాపీగా. రాజారావు చెప్పబోయే విషయాన్ని గూర్చి నేనేమాత్రం ఆసక్తిని చూపలేదు. ఈరోజున సూర్యుడు తూర్పున ఉదయించాడు!" అన్న విషయాన్నికూడా ఎంతో వింత విషయంలా చెప్పే అలవాటు రాజారావుది.

"అదేమిటండీ! అంత నెమ్మదిగా అడుగుతున్నారు? మీకింకా తెలీదా! మనాఫీసులో అందరికీ తెలుసే! అసలు న్యాయంగా ఈ వార్త ముందు మీకే తెలియాలి! మీకు ఇంకా తెలీదంటే నాకు చాలా ఆశ్చర్యంగా వుందండీ!"

టేబిల్ మీద కూర్చుని మొదలుపెట్టాడు. అసలు విషయాన్ని చెప్పకుండా ఇలా ఎంతసేపైనా మాట్లాడగలడు రాజారావు! ఇది అతనిలోని రెండో వ్యాధి లక్షణం!

"అసలు విషయం చెప్పు రాజారావు;" అన్నాను.

"చెప్తానండీ; చెప్పటానిక్కాదూ వచ్చింది? కాని ఈ విషయం మీకింకా తెలీలేదంటే నాకు భలేవింతగా వుందండీ" తన మామూలు ధోరణినే ఇంకా కొనసాగిస్తూ అన్నాడు.

నాకు చిర్రెత్తుకొచ్చింది. ఈ రాజారావు ధోరణిని ఆపకపోతే బుర్ర చెడి నాకు పిచ్చెక్కడం ఖాయం.

"రాజారావు! అసలు విషయం చెప్తే చెప్పు లేకపోతే వెళ్ళు. అంతేగానీ నన్ను విసిగించకు. నాకు చాలా పనుంది." అన్నాను విసుగ్గా.

నేను విసుక్కోవడం చూసి రాజారావు ముఖం ముడుచుకున్నాడు.

ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి

**శ్రీమతి యద్దనపూడి**

**సులోచనారాణి నవలలు**

| | |
|---|---|
| వీరాజనం | 16-00 |
| సహజీవనం | 15-00 |
| కీర్తి కిరీటాలు | 16-00 |
| రాధాకృష్ణ | 13-00 |
| ప్రేమలేఖలు | 14-00 |
| పార్థు | 12-00 |
| స్నేహమయి | 12-00 |
| సంసార రథం | 10-00 |
| ఈదేశం మాకేమిచ్చింది | 12-00 |
| అనురాగతోరణం (కథలు) | 10-00 |

అన్ని షాపులలో దొరుకుతవి లేదా కావలసిన పుస్తకాలకు M.O. పంపండి 0-25 పైసలకు V.P. పెట్టి పంపుతాము.

**క్వాలిటీ పబ్లిషర్స్,**
రామమందిరం వీధి, విజయవాడ-2.



వార్తలకు, వ్యాఖ్యలకు
**"ఆంధ్ర జ్యోతి"**
దినపత్రికనే చదవండి



**ఆరు గుళ్ళ ఆటోమేటిక్ ఇంగ్లీష్ మోడల్ పిస్టల్**

లైసెన్సు అవసరంలేదు




దృఢమైన మెటల్‌తో ఆధునిక సాంకేతిక నైపుణ్యంతో తయారుచేయబడింది. క్రూరమృగాలు మరియు దొంగల బారినుంచి మిమ్ము రక్షించును. మిరుమిట్లుగొలిపే మంట మరియు పెద్ద ధ్వని వెలువడుతుంది. ధర రు. 66-50 బెల్టుతో ఒరిజినల్ లెదర్‌కేసు మరియు 200 గుళ్ళు ఉచితం అదనపు ప్రతి వంద గుళ్ళకు రు. 5/- పోస్టేజి రు. 8-50 అదనం. ఆర్డరు నేడే పంపండి.

**VENUS SALES (AJ)**
Mahabir Ganj, Aligarh.


ఇక ఉపోద్ఘాతం మానేసి అసలు విషయంలోకి వచ్చాడు.

"అదేనండీ! సత్యంగారూ! మీ గోపాలరావుకి పొద్దున్నే ఒళ్ళు కాలిందట" అన్నాడు.

నేను వులిక్కిపడ్డాను. గోపాలరావుకి ఒళ్ళు కాలిందా?

"రాజారావు! ఎలా కాలిందో తెలుసా" ఆదుర్దాగా ప్రశ్నించాను.

"అదే తెలీదండీ!" అన్నాడు.

ఒక్కొక్కసారి రాజారావు చెప్పే మాటల్లో నిజం నేతిబీరకాయలో నెయ్యంత వుంటుంది. ఈ వార్తకూడా అటువంటి బాపతేమో!

"అసలు ఒళ్ళు కాలడం నిజమేనా?"

అనుమానంగా అడిగాను. నా మాటకు కోపం వచ్చినట్టుంది.

"నూటికి నూరు పాళ్ళు నిజమేనండీ! కావాలంటే ఆఫీసులో ఇంకెవర్నయినా అడగండి. పొద్దున్నే అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకేం లేదండోయ్' అన్నాడు రాజారావు సీరియస్‌గా.

ఇంతలో ఎవరో గుమస్తా రావడంతో-

"ఏమండోయ్! విన్నారా!" అంటూ అటు వెళ్ళాడు. నేను మనసులో హాస్పిటల్లో బెడ్‌మీద కాలిన శరీరంతో గోపాలరావు ఎంత బాధపడుతున్నాడో వూహిస్తున్నాను.

పొద్దున్నే ఎటువంటి దుర్వార్త విన్నాను! గోపాలరావుకి చిన్న దెబ్బ తగిలినా నేను సహించలేను. నాకేదైనా అయితే అతడూ భరించలేడు. అయితే మా మధ్యవున్న స్నేహానికి వయస్సు మాత్రం ఆరు నెలలు.

అసలతనితో పరిచయమే చాలా చిత్రంగా జరిగింది.

చిన్నప్పట్నుంచీ నాకు సాహిత్యమంటే వెర్రి అభిమానం. మార్కెట్‌లోకి వచ్చే ప్రతి పుస్తకం కొంటాను. కనిపించిన ప్రతి కథ చదువుతాను. ఆ వారం పత్రికలో పడిన 'ఎండమావులు' కథ నాకు చాలా నచ్చింది. ఆ కథను గూర్చి మాట్లాడుతుంటే ఈ రాజారావే అన్నాడు.

"ఆ రచయిత మనాఫీసులోనే వున్నాడండీ" అని.

నేను ఆశ్చర్యపోతూ "నిజంగానా" అన్నాను. "ఆ 'బి' సెక్షన్‌లోని సైనో గోపాలరావు లేడూ అతనే ఆ కథా రచయిత" అన్నాడు.

నాకొక విధమైన ఆనందం, గర్వం కూడా కల్గాయి.

ఆ సాయంత్రం నా అంతట నేనే


**బట్టతల నివారణ ధనం**

"30 రోజులలో బట్టతల నివారించబడును" అన్న ప్రకటన చూసి వివరాలు కనుక్కుందామని వెళ్ళాడు సుబ్బారావు ఆ క్లినిక్కు.

డాక్టరుతో మాట్లాడిన తర్వాత వసుగుతూ "నిజంగా మీ చికిత్సవలన ఉపయోగముంటుందా!" అని అన్నాడు. దానికి డాక్టర్ "క్రిందటి నెల పూర్తిగా బట్టతల అయిన ఓ వ్యక్తి నెల రోజులు ట్రీట్‌మెంట్ తీసుకున్నాక, బిల్లునుచూసి జుట్టు పీక్కోగలిగాడు తెలుసా" అని జవాబిచ్చాడు.

—కె. వేణుగోపాల్


గోపాలరావుని కలుసుకుని నన్ను నేను పరిచయం చేసుకున్నాను. అప్పటినుంచీ రోజూ ఆఫీసులోనూ, బయటా వీలైనప్పుడల్లా కలుసుకుని మాట్లాడుకుంటూ వుండేవాళ్ళం.

గోపాలరావు చామన చాయలో సన్నగా, పొడవుగా వుంటాడు. అతనిలో నన్నమితంగా ఆకర్షించింది నవ్వినప్పుడు తళుక్కుమనే అతనికళ్ళు. అతన్తో మాట్లాడుతుంటే గంటలు క్షణాల్లా గడుస్తుండేవి. నేనీ లోకంలో అభిమానించే వ్యక్తుల్లో గోపాలరావు ప్రథముడు. అటువంటి గోపాలరావుకి ఒళ్ళు కాలిందంటే చెప్పరాని బాధ కలుగుతోంది.

ఎందుకు కాలిందో!

బహుశ గ్యాస్ స్టవ్ బర్స్టు అయి వుంటుంది. ఇప్పుడిటువంటియాక్సిడెంట్స్ చాలా ఎక్కువయిపోయాయి. ఎలావుందో చూసి రావాలి.

డ్రాయరు తీసి ఫైళ్ళు బయటపెట్టాను. ఆఫీసులోకి ఒక్కొక్కరు రాసాగారు. నేను జేబులోంచి వక్కపొడి తీసి నోట్లో వేసుకుని ఇక పని ప్రారంభిద్దాం అనుకుంటుండగా రామనాథం వచ్చాడు. "ఇది విన్నారా మాష్టారూ" అంటూ.

నేను ఫైళ్ళు పక్కకు నెడూ "ఎవరి గురించి మీరు చెప్పేది. గోపాలరావు గురించేనా!" అన్నాను.

"అవును! అయినా ఈ రోజుల్లో ఆత్మహత్యలు మరీ ఎక్కువయిపోతున్నాయండీ" అన్నాడు.

నేను తెల్లబోయాను.

"ఆత్మహత్యా! ఎవరిగురించి మీరు మాట్లాడేది?"

"గోపాలరావు గురించేనండీ."

"మరి ఆత్మహత్య చేసుకుంది ఎవరు?"

"అతని భార్యే! ఒంటిమీద కిరసనాయిలు పోసుకుని అగ్గిపుల్ల గీసుకుని అంటించుకుందట. ఈయన చూసి మంటల్ని ఆర్పబోయాడుట. ఇతనికీ కొద్దిగా ఒళ్ళు కాలిందిట. హాస్పిటల్లో వున్నారు ప్రస్తుతం యిద్దరూ."

రామనాథం మాటలు విని కట్టెలా బిగుసుకుపోయాను. అయిదు నిమిషాలకు గానీ తేరుకోలేకపోయాను. ముఖానపట్టిన చెమటని రుమాలుతో అద్దుకుంటూ—

"రాజారావు ఇలా చెప్పలేదే!" అన్నాను.

"వాడి ముఖం! వాడు ఏ రోజు సరిగా చెప్పాడు గోపాలరావు ఇంటిపక్కాయన స్వయంగా నాతో చెప్పాడు. మీరూ, గోపాలరావూ ఫ్రెండ్సు కదా! మీకు తెలీదేమోనని చెప్పడానికి వచ్చాను వస్తాను సత్యంగారూ!" అంటూ వెళ్ళిపోయాడు.

రామనాథం అందించిన వార్త నన్ను ఆశ్చర్యంలో ముంచింది.


"గోపాలరావు భార్య ఆత్మహత్య చేసుకోబోయిందిట అతను రక్షించాడుట.

అసలతని భార్యకు ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏం వచ్చిందో? గోపాలరావు రెండు మూడుసార్లు భార్య గూర్చి చెప్పాడు. ఆవిడ చాలా అందంగా వుంటుందని, తన రచనలకి ఎంతో ప్రోత్సాహం యిస్తుందనీ, తనకు అన్ని విధాలా అనుకూలవతియైన భార్య దొరికినందుకు చాలా గర్విస్తున్నానని కూడా చెప్పాడు. మరి అటువంటి ఆవిడ ఎందుకు ఆత్మహత్య చేసుకుంటుంది? ఇద్దరు చిన్న పిల్లలు కూడా వున్నారు. ఈ మధ్య పత్రికలో చదివాను ఢిల్లీలో రోజుకు ఒక స్త్రీ అయినా ఆత్మహత్య చేసుకుంటుందిట. దానిక్కారణం కట్నం డబ్బు సరిపోకో, తెచ్చిన సారె నచ్చకో అత్తమామలు, భర్తా కలిసి ఆమెని ఆరళ్ళు పెడుతున్నారుట అవి భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారుట.

కాని గోపాలరావు భార్యకు అటువంటి బాధలులేవు అత్తమామలు లేరు .... పైసా కట్నం తీసుకోకుండా గోపాలరావు పెళ్ళి చేసుకున్నాడు.

గుణందగరికి వస్తే గోపాలరావుకి సిగరెట్ అలవాటుకూడా లేదు పైగా మెతక మనిషి. కోపం అంటే ఎలా వుంటుందో తెలీనివాడు. గోపాలరావువంటి వ్యక్తి భర్తగా దొరకడం నిజంగా ఆవిడ అదృష్టమే. ఇన్నీవుండీ ఆవిడ ఆత్మహత్య


నీటిలోని క్రిములనుండి మీ కుటుంబాన్ని రక్షించండి



JOHNSON

వాటర్ ఫిల్టర్

సోనో విజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

Suvarna

ఋణం లభించును

S.E. Regd No. 1509/STN/CE * M. L. Regd. No. 23
Phone No. 3007 * Grams : "SYNDICATE"

Regd. with Govt. of India and No. assigned as A/31639

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునదేమనగా మా క్లయింట్స

M/s. SATNA SYNDICATE BANKER
Muktiyarganj: SATNA - 485 001 (M. P.)

బ్యాంకర్స వ్యాపారం చేయుచు ఎటువంటి తనఖాలు, తాకట్టులు, ఆస్తులు గ్యారంటర్లు లేకుండా కూడ, భారతదేశ మంతట, చట ప్రకారంగా ఋణములు యిచ్చుచున్నారు. ఋణములు: (i) టాక్సీ, ట్రక్కులు, ఆటో రిక్షాలు, బస్సులు, మోటార్ సైకిల్స, స్కూటర్లు, పంపుసెట్లు, ట్రాక్టర్లు, పవర్ టిల్లర్సు, హార్వెస్టర్లు మొదలగునవి కొనుటకు (ii) వివాహములకు (iii) వ్యవసాయమునకు (iV) బావులను త్రవ్వుటకు (V) డైరీ, పౌల్ట్రీ, పిగ్గెరీ ఫారమ్‌లకు (Vi) ఇండస్ట్రీలకు (Vii) వ్యాపారములకు (Viii) కంట్రాక్టర్ షిప్‌లకు (iX) ఇండ్లు, సినిమాహాల్స కట్టుటకు (X) ఫిల్మ ఇండస్ట్రీలకు (Xi) పెర్సనల్ లోన్లు మొదలగువానికి 10 సంవత్సరములలో సులభ వాయిదాలలో తీర్చే పద్ధతులలో లభించును. అప్పు పొందగోరువారు ఋణముల యొక్క విధానములను, నియమ-నిబంధనలను, లోన్ డాక్యుమెంట్స మరియు పూర్తి మార్గదర్శకము (గైడెన్స) నకును, రు. 20/-లు మనియార్డరు ద్వారా మా క్లయింట్స M/s. SATNA SYNDICATE BANKER నకు పంపి పొందండి. నియమ-నిబంధనలు మీకు అనుకూలంగా లేనిచో, డాక్యుమెంట్లు వాడకుండా తిరిగి పంపినవారికి పై రుసుము వెంటనే వాపసు చేయబడును. (ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషు / హిందీలో మాత్రమే)

(Strictly Without Prejudice).

S. S. PARIHAR, Advocate (M. P. High Court) SATNA.
B. S. BISEN, Advocate (M. P. High Court) SATNA.

చేసుకోబోయిందీ అంటే అదేదో పెద్ద కారణమే అయివుండి వుంటుంది."

ఆఫీసులో అందరూ ఎవరి పనుల్లో వాళ్ళు మునిగారు.

కాని నాకు పనిచెయ్యబుద్ధికావటంలేదు.

ఈ క్షణాన రెక్కలుంటే గోపాల్రావు ఇంటి ముందు వాలి అతని భార్యకి వచ్చిన కష్టమేమిటో తెలుసుకోవాలని వుంది. కాని సూపర్నెంటు వచ్చేవరకూ పర్మిషన్ రాదు. ఇక సూపర్నెంటు ఎప్పుడు వస్తాడో ఆ దేవుడికే తెలియాలి!

ఏది తప్పినా ఆఫీసు పని తప్పదుకదా! యిష్టం లేకపోయినా పిచ్చిగా ఆలోచించే మనసుని అదుపులో పెట్టుకోడానికైనా ఫైళ్ళల్లోకి తల దూర్చక తప్పదనుకుంటూ ఫైళ్ళు ముందుకు లాక్కున్నాను.

అరగంట గడిచింది. అప్పుడే అందరూ అలసిపోయినట్టున్నారు. ఫైళ్ళు కట్టేసి కాఫీలకి, సిగరెట్లకి బయటికి వెడుతున్నారు. రోజూ అయితే ఈ పాటికి నేనూ ఫైలు కట్టేసి క్యాంటిన్‌కి బయలుదేరేవాడిని. అక్కడ గోపాల్రావు కలిసేవాడు. కాస్సేపు యిద్దరంకలిసి కొత్త పత్రికల్లో పడ్డ కథలనుగూర్చి మాట్లాడుకునేవాళ్ళం. కాని ఈ రోజు క్యాంటిన్‌కి వెళ్ళాలని లేదు. గోపాల్రావులేని క్యాంటిన్‌కి రుచీ రంగూ వుండదు.

"సత్యంగారూ! ఇంకా కూర్చున్నారేమండీ! రండి కాఫీకి పోయొద్దాం."

ఫైల్లోంచి తలెత్తి చూశాను. ఎదురుగా టైపిస్ట్ రాజు.... నేను కదలకుండా అలాగే కూర్చుని

"రాబుద్ధికావడం లేదయ్యా" అన్నాను.

"ఏం."

"మనసంతా అదోలా వుందయ్యా" అన్నాను విచారంగా.

"ప్చ! వుండదుటండీ! అయినా మనకే ఇలా వుంటే పాపం గోపాల్రావు ఎంత బాధపడుతున్నాడో?"

"అవును సుమా! నెనిందాకట్నించీ గోపాల్రావు భార్య కొచ్చిన కష్టమేమిటా అని ఆలోచిస్తున్నానే కాని, గోపాల్రావు విషయం మర్చిపోయాను. భార్య ఆత్మహత్యకు ప్రయత్నించిందీ అంటే అతనికెంత అవమానం! రేపట్నించీ ఆఫీసులో తలెత్తుకు తిరగ్గలడా! అసలే సున్నితహృదయుడు! ఎలా భరిస్తాడో ఈ బాధని!" ఇందాకటి జాలిపోయి ఆవిడ మీద కోపం వచ్చింది!

"హాస్పిటల్‌కి వెళ్ళి గోపాల్రావుని చూసి రావాలయ్యా!" అన్నాను.

"అబ్బే! వెళ్ళినా ప్రయోజనం వుండదు మాష్టారూ! అతను మన స్పృహలో లేడు."

నాకు ఆశ్చర్యం వేసింది.

"అదేమిటయ్యా! అతనికి కొద్దిగానేగా కాలింది."

"అదేమిటండోయ్! అలా అని మీకెవరు చెప్పారు!"

"రామనాథంగారు."

"సరిసరి! ఆయనమాటలే నమ్మారూ" అయినా ఒళ్ళంతాకాలి కట్లతో అతనుంటే. కొదిగానేకాలిందని ఎలాఅనగలిగాడండీ!"

"ఒళ్ళంతా కాలిందా!" తెల్లబోతూ అన్నాను.

"ఆ! గోపాల్రావు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాడు. ఒళ్ళంతా కిరసనాయిలు పోసుకుని అంటించుకున్నాడు. ఇంతలో అతని భార్యచూసి ఆ మంటల్ని ఆర్పింది. ఆవిడకి కొద్దిగా చేలుతు కాలాయి."

నాకు తల తిరిగిపోయింది!

గోపాల్రావు ఆత్మహత్య చేసుకోబోయాడా!

"రాజూ! నువ్వు చెప్పేది నిజమేనా!"

"నిజమేనండిబాబూ! వాళ్ళింట్లో పని చేసే మనిషే మా ఇంట్లోనూ చేస్తుంది. ఆదే ప్రొద్దున్నే ఈ వార్త అందించింది. హాస్పిటల్లో వున్నాడంటే చూసొద్దామని బయటికి వచ్చాను. మా ఎదురింటాయన గుమ్మంలోనే ఎదురుపడ్డాడు. ఎదురుపడి-'ఎక్కడికి మాష్టారూ' అన్నాడు. నేను చెప్పాను. ఆయన వెంటనే 'నేను అక్కడి నుంచే వస్తున్నా. డాక్టరు చూడటానికి

## ఒక నిరుద్యోగికి ఒక పోలీసాఫీసర్ ఇచ్చిన కాండక్ట్ సర్టిఫికెట్

"నేను శ్రీ చింతామణిగారి పుత్రుడయిన శ్రీ చక్రపాణిని గత రెండు సంవత్సరాలుగా ఎరుగుదును. నేను సేకరించిన సమాచారం ప్రకారం నాకు తెలిసినంత వరకూ నేటి వరకూ అతడు పిక్ పాకెటింగ్ చేస్తుండగా గాని, వ్యభిచార గృహాలపైన, జూదశాలల పైన రెయిడింగ్ జరుపుతున్నప్పుడుగాని పట్టుబడలేదు. సంఘ విద్రోహకర శక్తులతో అతడు సంబంధం కలిగివున్నట్లు ఇంతవరకూ రికార్డులో లేదు. ఇతనికి విరుద్ధంగా పోలీసువారు ఏ కోర్టు (ల) లోనూ నేటి వరకూ ఎటువంటి కేసు దాఖలు చెయ్యలేదు. ఈ కారణాల దృష్ట్యా ఇతడు ఋజువర్తనుడని సర్టిఫై చేయుచున్నాను."

శ్రీనివాసరావ్ వైద్యుల, గుంటూరు


## సౌండ్ అండ్ లైట్ ఇనిస్టిట్యూట్

నక్రేకల్, నల్లగొండజిల్లా-508 211 ఫోన్ : 80

రేడియో టి. వి., టేపురికార్డర్, సినిమా ప్రొజెక్టర్, మైక్‌సెట్లు మొదలైన వాటి రిపేరింగ్ ఇంటివద్దనే నేర్చుకొనుటకు తగిన ఏర్పాట్లతో తెలుగు పోస్టల్ కోర్సులు గలవు. పూర్తి వివరములకు 50 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి.

రేడియో రిపేరర్స్, టెక్నికల్ స్టూడెంట్స్‌కు తగిన మాన్యువెల్స్, ఇన్‌ఫర్మేషన్స్, నోట్సు, పుస్తకాలు గలవు.

ట్రాన్సిస్టర్ రేడియోల పోస్టల్ కోచింగ్ తెలుగు నోట్సు రు. 45/-
కాని 15-8-81 వరకు ప్రత్యేక తగ్గింపులు రు. 25 లకే పంపబడును.



నూతనయవ్వనం పొందండి. సంతానవంతులుకండి! చర్మవ్యాధులనుండి విముక్తులుకండి! హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్రస్ఖలనము, అంగము చిన్నది అగుట, అవసరకాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు. ప్రతి ఆదివారం భీమవరం షణ్ముఖలాడ్జినందు ఉ॥ 9 నుండి సా॥ 6-30 వరకు క్యాంపు కలదు.

SHAH

డా॥ డి. మార్కండేయులు ఆయుర్వేద భిషక్
సెక్స్ & స్కిన్ స్పెషలిస్టు
పార్కు రోడ్, గుడివాడ-521301, ఫోన్ 522 & 540

వొప్పుకోలా. చేసేదిలేక తిరిగొస్తున్నా" అన్నాడు.

"ఏం ! అంత సీరియస్‌గా వుందా !" అన్నాను.

"ఆఁ మన స్వగృహలో లేదు" అన్నాడాయన. నేనిక తర్వాత వెడదామని లోపలికొచ్చాను. మా యెదురింటాయనా, గోపాల్రావూ బంధువుల్లెండి. మరి ఆయన అబద్ధం చెప్తాడా !" అని యెదురుప్రశ్న వేశాడు రాజు.

నిజమే. ఎందుకు చెప్తాడు ? చెప్పడు. ఆయనా చెప్పడు. రామనాథం, రాజారావులూ అబద్ధంచెప్పరు. అయితే మరి ఒక విషయాన్ని గూర్చి యిన్ని భేదాభిప్రాయాలు ఎలా వచ్చాయి. యివన్నీ నిజం కావు. ఇందులో ఏదో ఒకటే నిజమై వుంటుంది.

అయితే ఏది నిజం? ఏది అబద్ధం? "చూశారా మాష్టారూ! కాలం ఎలా మారిందో! పూర్వం ఆత్మహత్యలు ఆడవాళ్ళే చేసుకునేవారు. ఇప్పుడు మగవాళ్ళూ మొదలుపెట్టారు. అందునా ఇలా కిరసనాయిలు పోసుకుని అంటించుకోవడం అసలు ఆడవాళ్ళ పద్ధతి. మగవాళ్ళూ ఇప్పుడు ఇదే పద్ధతి అనుసరిస్తున్నారన్నమాట" అన్నాడు.

నేను లోకాన్నిగూర్చి ఆలోచించటం లేదు. గోపాల్రావు ఆత్మహత్య చేసుకోవడం ఎంతవరకూ సంభవమా ! అని ఆలోచిస్తున్నా. మగవాడు ఆత్మహత్య చేసుకున్నాడూ అంటే డబ్బు సమస్య అన్నా అయివుండాలి లేదా కుటుంబ సమస్యఅన్నా అయివుండాలి. నాకు తెల్సినంతవరకూ గోపాల్రావుకి ఈ రెండు సమస్యలూ లేవు రచయితగా మంచి పేరుంది. చక్కటి ఉద్యోగం. స్వర్గంలాంటి సంసారం. అతను ఆత్మహత్య చేసుకోబోవడానికి కారణం ఏమై వుంటుంది ? ఆలోచించేకొద్దీ నా ఆరాటం పెరిగిపోతోంది.

నా ఆలోచనల్లో రాజు ఎప్పుడు వెళ్ళిపోయాడో గమనించలేదు.

ఏదయినా అతని బంధువు ఎందుకు అబద్ధం చెప్తాడు? గోపాల్రావుకి నిజంగానే సీరియస్‌గా వుండి వుంటుంది.

త్వరగా సూపర్నెంటు వస్తే పర్మిషన్ అడిగి హాస్పిటల్‌కి వెళ్ళి చూడాలని వుంది సూపర్నెంటు వచ్చేవరకూ నిమిషాలు లెక్కపెట్టుకుంటూ గడిపాను.

ఒంటిగంట ప్రాంతంలో వచ్చాడు సూపర్నెంటు. నేను అతని దగ్గరికి వెళ్ళి జరిగింది చెప్పి "గోపాల్రావుని చూసొస్తానండీ! గంట పర్మిషన్ కావాలి" అన్నాను. ఏ కళ నున్నాడో యెక్కువ ప్రశ్నలు వేయకుండా వెంటనే పర్మిషన్ యిచ్చాడు.

నేను టేబిల్ సర్దేసి బయటికొచ్చి నా సైకిల్ తీశాను. రాజు చెప్పిన హాస్పిటల్‌కి వెళ్ళి నర్సును ఎంక్వైరీ చేశాను. నర్సు ఆ పేరుగలవాళ్ళెవరూ హాస్పిటల్లో లేరంది.

ఇక యిలా కాదు పని అనుకుని నా వాహనాన్ని గోపాల్రావు యింటివేపు మళ్ళించాను.

గోపాల్రావు యింటిముందు ప్రశాంతంగా వుంది. నేనూహించినట్లు ఏ సందడీ లేదు. ఎందుకో నా మనస్సు కీడుని శంకించింది. సైకిలు ఇంటిముందు ఆపి తలుపు తట్టాను.

తలుపు తెరుచుకుంది.

ఎదురుగా గోపాల్రావు.

లుంగీ కట్టుకుని పైన బనీను వేశాడు.

నవ్వుతూ నిల్చున్నాడు. నా కళ్ళను నేను నమ్మలేకపోయాను !

ఇది కలా! నిజమా! అని గిల్లుకున్నాను. మంట పుట్టింది ! అయితే నేను చూస్తున్నది నిజమేనన్నమాట !

మరి ఒళ్ళంతా కాలిందన్నారు! ఆత్మహత్య అన్నారు! హాస్పిటల్ అన్నారు! ఇతను బాగానే వున్నాడే!

"ఏమిటండీ! అలా నిర్ఘాంతపోయి చూస్తున్నారు? రండి లోపలికి" నవ్వుతూ ఆహ్వానించాడు గోపాల్రావు.

లోపలికి అడుగు పెట్టాను.

అతను చూపించిన కుర్చీలో కూర్చున్నాను.

"ఇంత ఎండలో వచ్చారే! వుండండి ఇప్పుడే వస్తాను!" అంటూ లోపలికెళ్ళి షర్బత్ తెచ్చిచ్చాడు. చల్లటి షర్బత్ తాగగానే ప్రాణం లేచొచ్చినట్లయింది. కాస్త తెప్పరిల్లాను. గోపాల్రావు కూడా నా కెదురుగా కూర్చున్నాడు.

"మీరివ్వాళ ఆఫీసుకు రాలేదే ?" అన్నాను సంభాషణకి ఉపక్రమిస్తూ !

"మా ఆవిడకి ఒంట్లో బాగాలేదండీ !" అన్నాడు !

"ఏవిటీ సుస్తీ ?"

"రాత్రి నుంచీ జ్వరం ?" అని వూరుకున్నాడు !

నాకు అసలు విషయం ఎలా అడగాలో తోచలేదు ! అతను చెప్పటం లేదు. నిప్పులేందే పొగ రాదంటారు. ఏమీ లేకుండానే అంతమంచీ అలా యెందుకు చెప్పుకుంటారు ! అసలు అతని భార్యకు నిజంగా జ్వరమేనా ! లేక ఒళ్ళు కాలితే చెప్పడానికి సంశయిస్తున్నాడా ?

ఆలోచిస్తూ గోపాల్రావునే చూస్తున్న నాకు గోపాల్రావు కాలిమీద బాండేజ్ లాంటిది కనబడింది.

"అదేమిటి ?" అన్నాను !

గోపాల్రావు తన కాలిని చూసుకుంటూ.

"ఓ అదా!" అని నవ్వేసి-

"ప్రొద్దున కాఫీ కాదామని స్టవ్ వెలిగించాను. చెయ్యి తగిలి స్టవ్ నా కాలిమీద పడింది ! కాలు కొద్దిగా కాలింది ! నేనే ప్రథమచికిత్స చేశాను ! "అన్నాడు.

నా అనుమానం మబ్బు విడినట్లు విడిపోయింది ! జరిగింది తెలుసుకుంటున్న కొద్దీ నాకునవ్వాగడంలేదు! పెద్దగా నవ్వాను నవ్వి గోపాల్రావుకి జరిగింది చెప్పాను.

"చూశారా ! లోకం యెలాంటిదో ! ఇదిగో తోకంటే అదిగో పులి అంటుంది" అన్నాను.

"నిజమేనండీ ! ఇన్నాళ్ళూ నేనొక్కడినే మనాఫీసులో రచయిత ననుకుంటున్నాను. కాని అజ్ఞాతంగా ఇంతమంది రచయితలూ, కవులూ, మనాఫీసులో వున్నారని ఇప్పుడే తెలిసింది ! అవకాశంవస్తే ఒక్కొక్కడూ, ఒక్కొక్క మహా రచయితో, మహాకవో అవుతాడు!" అన్నాడు గోపాలరావు!


శ్రీకవితా వారి నూతన ప్రచురణలు
ఆంధ్రుల అభిమాన రచయిత(త్రు)ల నవలలు
యీ నెలలోనే విడుదలయినవి

ఆదర్శాలు... పి. పద్మినీదేవి 15-00
అమరప్రేమ... కాకాని కమల 6-00
పెద్దక్క ...... సోమంచి రామం 11-00

చిట్టిబాబు అపూర్వంగా చిత్రించిన నవలలు
సూర్యకాంతి... చిట్టిబాబు 10-00
అనుభవం..... చిట్టిబాబు 10-00
మీకు కావలసిన పుస్తకాల ధరలో 1రూ. తగ్గించి M.O. చేసిన ఆరురూపాయికి V.P.P.లో పంపగలము

శ్రీకవితా పబ్లికేషన్స మ్యూజియం రోడ్డు విజయవాడ-2